# సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీల్లో నగదు సీజ్


వివారాలు వెల్లడిస్తున్న పోలీసులు

**దౌల్తాబాద్,మార్చి 25,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దౌల్తాబాద్ మండలంలోని చంద్ర కల్ గ్రామంలో అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ దగ్గర పోలీసులు వాహన తనీఖీలు చేస్తుండగా కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు కారులో తీసుకెల్తున్న రూ. 1,00,000 సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీశైలం యాదవ్ తెలిపారు. రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్తే తప్పనిసరిగా సంబంధిత పత్రాలను వెంట తీసుకురావాలన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త


# ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**కేశంపేట, మార్చి 25 ప్రభాతవార్త** కేశంపేట మండలప రిధిలోని కాకునూరు లేమామిడి తొమ్మిదిరేకుల నిడుదవెల్లి గ్రామాల వాగులనుంచి రాత్రి వెళ్లలో ఇసుకాసూరులు అక్రమంగా ఇసుకను వేరే ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆదివారం తెల్లవారుజామున కాకునూరు గ్రామ శివారులోగల వాగునుంచి అదే గ్రామానికి చెందిన కరికే సురేష్ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసుల కంటపడ్డాడు. ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. ట్రాక్టర్ యజమాని కరికే సురేష్ డ్రైవర్ ఢిల్లీరాములుపై ఎఎస్ఐ నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగం తెలిపారు.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కమాల్‌రెడ్డి పరీక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

## బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు కమాల్‌రెడ్డి పై దాడి

### -పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్

**వికారాబాద్,మార్చి 25, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కమాల్‌రెడ్డి పై ఓ యువకుడు కత్తితో దాడీ చేసిన సంఘటన సోమవారం మండల పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వికారాబాద్ సీఐ నాగేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మండలం పుల్సుమామిడి గ్రామానికి చెందిన కమాల్‌రెడ్డి గతంలో సర్పంచ్‌గా బాద్యతలు నిర్వర్తించారు. అప్పట్లో అదే గ్రామానికి చెందిన నాగిరెడ్డి, అతని భార్య కుటుంబ తగాదాల విషయమై గొడవ పడ్డారు. ఈ విషయమై కమాల్‌రెడ్డి వద్దకు నాగిరెడ్డి, అతని భార్య పంచాయితీ వచ్చింది. గ్రామ పెద్దగా నాగిరెడ్డి భార్య వైపు పంచాయితీ తీర్పును కమాల్‌రెడ్డి చెప్పాడు. దీంతో కమాల్‌రెడ్డిపై నాగిరెడ్డి కక్ష పెంచుకున్నాడు. సోమవారం హోలీ సంబురాలు జరుపుకొంటున్న సమయంలో అదును చూసి కమాల్‌రెడ్డిపై నాగిరెడ్డి కత్తితో దాడి చేశాడు. దీంతో కమాల్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కమాల్‌రెడ్డిని వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకన్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆసుపత్రికి వచ్చి కమాల్‌రెడ్డిని పరామర్శించారు. ఈ మేరకు కేసు నమెదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్


మీడియాలో మాట్లాడుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, మార్చి 25, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఫరూఖ్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చౌలపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీనాయకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమాక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తున్న సంక్షేమ పథకాలు బడుగుబలహీన వర్గాలకు వరం అని, బీదవారి అభివృద్ధికోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ప్రజా పాలన అందించాలని ఆయన కొనియాడారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనునిత్యం శ్రమిస్తున్నారని ఇలాంటి నాయకుడు మనకు దొరకడం మనఅదృష్టమని అన్నారు. మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సింగ్‌రావు

**ఘట్‌కేసర్, మార్చి 25, ప్రభాతవార్త:** జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిప్పల నర్సింగ్‌రావు నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేతుల మీదుగా ఆయన నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మం డలం కొర్రెముల గ్రామానికి చెందిన నర్సింగ్‌రావు మాల సామాజిక వర్గ సంక్షేమానికి చేస్తున్న కృషికి గుర్తించి రాష్ట్ర కార్యానిర్వహక అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. 2009 నుంచి 2014 వరకు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ మాలమహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్ నాయకత్వంలో నర్సింగ్‌రావు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా, ఉమ్మడి రంగారెడ్డి ప్రధాన కార్యదర్శిగా, రంగారెడ్డిజిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. దళిత, బహుజనుల హక్కుల కోస ం పోరాడిన నాయకుడిగా జాతీయ మాలమ హానాడు రాష్ట్ర కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా పనిచేసిన ఆయ నను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు.



నియామకపత్రం అందుకుంటున్న నర్సింగ్‌రావు

# చేవెళ్ల కాంగ్రెస్‌లో అసమ్మతి జ్వాలలు

**కాకరెపుతున్న చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ గిరీ?**
**చేవెళ్ల నేతలపై మండలంలోని నాయకులు గుస్సా..**
**నియోజకవర్గ ఇంచార్జి బీంభరత్‌ను కట్టడి చేస్తున్న ఇద్దరు నేతలేవరు?**



**చేవెళ్ళ, మార్చి 25, ప్రభాతవార్త** చేవెళ్ల కాంగ్రేస్ పార్టీలో అసమ్మతి గళాలు గళం విప్పుతున్నాయి. చేవెళ్ల గ్రామానికి చేందిన కోదరు నేతపై మండలంలోని నాయకులు గుస్సా గా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ బిసి జనరల్ వర్గానికి రిజర్వేషన్ రావడంతో పలువురు నేతలు పోటి పడుతున్నారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులను కాదని తమకు అనుకులంగా ఉన్న నాయకుడికి చైర్మన్ గిరీని కట్టబెట్టాలని చుస్తున్న నేతలపై సీనియర్ నాయకులు మండిపడుతున్నారు. తమను సంప్రదించకుండానే చేవెళ్లకు చేందిన కొందరు నేతలు వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండలంలోని నాయకులు ముకుమ్మడిగా అగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పదివి కోసం అంతారంకు చేందిన వెంకటేష్, గోల్లపల్లికి చేందిన శ్రీనివాస్ గౌడ్, నాంచేరికి చేందిన పెంటయ్యగౌడ్, ఈర్లపల్లికి చేందిన నర్సింలు, పల్గుట్టకు చేందిన శ్రీనివాస్‌గౌడ్‌లు పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా చేవెళ్లకు చేందిన కొందరు నేతలు మాత్రం ఏకపక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలున్నాయి. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు మద్దతు పలుకకుండా తమ అనుచరులకు మాత్రమే మద్దతు పలుకుతున్న చేవెళ్ల నేతలపై మండలంలోని నాయకులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల కాంగ్రేస్ పార్టీలో గత కోన్ని రోజులుగా కొనసాగుతున్న అంతర్గత విబేదాలు మార్కెట్ చైర్మన్ పదవి రూపంలో బయటకి వచ్చిందని పలువురు వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల కాంగ్రేస్ పార్టీలో వర్గ విబేదాలు ఉన్నప్పటికి కాని మెము అంతా ఒక్కటేనని పైకి మాత్రం మెక పోతు గంబీరంను ప్రతి ఒక్కరు ప్రదర్శిస్తున్నారు. చేవెళ్లకు చేందిన నేతలపై మండలంలోని మెజార్టీ నాయకులు వ్యతిరేకంగా తమ గళంను వినిపిస్తున్నారు. బహిరంగంగా విమర్శించలేక ముఖ్యఅనుచరుల వద్ద అంసంతృప్తి గళంను విప్పుతున్నారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి పామెన బీంభరత్‌కు ప్రజల అదరణ పెరిగింది. గతంలో కంటే ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తరువాత జనంలోకి మంచి గుర్తింపుతో పాటు ఏదైన పని జరుగాలంటే భీంభరత్ దగ్గరికి వెళ్లితేనే పని జరుగుతుందని ప్రజలు బావిస్తున్నారు. దీంతో వందలాది జనం ప్రతి నిత్యం భీంభరత్ ఇంటికి క్యూ కడుతున్నారు. ఇదిలా ఉండగా భీంభరత్ ఇంకా జనంలోకి వెళ్లకుండా చేవెళ్లకు చేందిన నేతలు కట్టడి చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. చేవెళ్లకు చేందిన నేతలు సూచించిన వారిని మాత్రమే కలువాలని, వారు ఏ ఫంక్షన్‌కు చేప్పితే దానికి మాత్రమే కావాలని ఏదో విధంగా అయన కాళ్లకు బందం వెస్తున్నరన్న విమర్శలున్నాయి. చేవెళ్లకు వచ్చినప్పుడు భీంభరత్‌ను కలిసేందుకు ఎప్పుడు వెల్దామనుకున్న అ ఇద్దరు ముగ్గురు నేతలే దర్శనమిస్తుంటారని మండలంలోని నాయకులు, జనం వాపోతున్నారు. ఎం చేప్పుకుండా మంటే ఎప్పుడు వారే ఉంటున్నారని, నియోజకవర్గ నేత బీంభరత్ వస్తుండన్న సమాచారం మాకు ఎందుకు చేరడంలేదని, చేవెళ్ల మండలంలోని నాయకులు, ప్రజలను భీంభరత్‌కు దగ్గర కానివ్వడంలేదని విమర్శిలు బలంగా వినిపిస్తున్నాయి. ఏదిఎమైనా చేవెళ్ల కాంగ్రేస్‌లో అసంతృప్తితో నాయకులు రగిలిపోతున్నారు. గ్రామాలల్లో కాంగ్రేస్ పార్టీకి ఓటు బ్యాంకు బలంగా ఉంది. దినిని అసరాగా తీసుకుని కాంగ్రేస్ పార్టీ తమవల్లనే ఉందని, తామె ఓట్లు వెపించామని అ సీనియర్ నాయకుల వల్ల కాలేదని కోందరు నాయకులు తమ పలుకుబడి పెంచుకున్నట్లు విమర్శలున్నాయి.

# మారెపల్లిలో మైనింగ్ మాఫీయా !

**గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళలో తవ్వకాలు**
**లీజులు ఓ చోట తవ్వకాలు మరో చోట**
**ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి !!**
**పర్యవేక్షించని మైన్స్, రెవెన్యూ అధికారులు !!**


ఇటాచీతో సుద్దను తోడుతున్న దృశ్యం

**పెద్దేముల్, మార్చి 25, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమంగా సుద్దను తవ్వుతున్న పట్టించుకునేనాథులే కరువయ్యారు. లీజులు లేకున్న భారీగా సుద్ద తవ్వకాలు చేపట్టి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఒక వేళ లీజులు ఉన్న తవ్వకాలు మరోచోట జరిపి అధికారుల కళ్ళను కప్పివేస్తున్నారు. సుద్ద తవ్వకాల కోసం ప్రభుత్వం నుంచి లీజులు రాకపోవడంతో రాత్రి వేళలో కొందరు గుట్టు చప్పుడు కాకుండా సుద్ద తవ్వకాలు చేపట్టితెల్లారేసరికి మిషన్లు ఎక్కడొ ఓ చోట నిలిపి వేస్తున్నారు. మరికొందరు ప్రభుత్వ సెలవు దినాలతో సుద్ద తవ్వకాలు చేపడుతున్నారు. లీజులు పొందనివారు ఒకరికి ఒకరు పోటాపోటిగా అక్రమంగా సుద్ద తవ్వకాలు చేపట్టి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. పాత లీజుల పేరిట కొత్త నాటకానికి తెరలేపుతు సుద్ద తవ్వకాలు చేపడుతున్నారు. పెద్దేముల్ మండలంలోని మారెపల్లిలో అక్రమ మైనింగ్ జోరుగా కొనసాగుతోంది. మారెపల్లి శివారులోని సర్వే నెంబర్ 34లో సుమారు 20 ఎకరాల సుద్ద భూమి ఉంటుంది. అందులో కొందరికి లీజులు వచ్చి సుద్ద తవ్వకాలు చేపట్టడం కూడా పూర్తి అయింది. కాని అట్టి భూమిలో కొందరు లీజులు రాని వారు లీజులు ఉన్న వారి పేరుతో అక్రమ మైనింగ్ కొనసాగిస్తున్నారు. కొందరు సుద్దవ్యాపారులు సిండికేట్‌గా మారి అక్రమంగా సుద్దను తవ్వి జేబులు నింపుకుంటున్నారు. సుద్ద తవ్వకాల కోసం లీజులు పొందిన భూయజమానులభూములలో మైన్స్, రెవిన్యు అధికారులు అట్టి భూమిని సర్వే చేయించి హద్దు రాళ్ళు పాత వలసి ఉంటుంది. కాని అక్కడ అదేమి లేకుండాఇష్టానుసారంగా ఎవరికి వారే అక్రమంగా సుద్దను తవ్వి రాత్రికే రాత్రి మాయం చేస్తున్నారు. ఇంత తతంగం జరుగుతున్న మైన్స్, రెవిన్యు అధికారులుపర్యవేక్షించకపోవడంతో పలువురు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. లీజులు, రాయల్టీలు లేకుండా అక్రమ సుద్ద వ్యాపారం జరుగుతున్నసంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ సుద్ద వ్యాపారానికిచెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.


మాట్లాడుతున్న పి.నారాయన్‌రెడ్డి

## క్రీడల్లో గెలుపోటములు సహజమే

### జిల్లా పశుగణాభివృద్ధి సంఘం మాజీ చైర్మెన్ నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, మార్చి 25, ప్రబాతవార్త:** క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా పశుగణాభివృద్ధిసంఘం మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించినప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటు ముగింపు కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా పి.నారాయన్‌రెడ్డి, మైనార్టీ సెల్ కన్వీనర్ యండి. రియాజ్, మార్కెట్ కమిటి మాజీ ఉపాద్యాక్షులు జితేం దర్‌రెడ్డి, మండలపార్టీ మాజీ అధ్యక్షులు ఎస్.నారాయన్‌రెడ్డి, డివై నర్సిములు, మాజీ యంపిటిసివిద్యాసాగర్ పాల్గొని విజేతలకు బహుమ తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మంచిని గ్రహించి చెడు వ్యసనాల కుదూరంగా ఉండాలని సూచించారు. క్రీడకా రులలో దాగియున్న నైపుణ్యం వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. క్రికెట్‌టోర్నమెంటులో మొదటి బహుమతిగా కింగ్స్ 11, ద్వితియ బహుమతిగా ప్రెండ్స్ లెవెల్ విజేతలుగా నిలిచారు. విజేతలకు సోసైటిడైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి నగదును, డివైనర్సి ములు, ట్రోఫీలను, అత్యదిక సిక్సు లు కొట్టిన క్రీడాకా రునికి పి.నారా యన్‌రెడ్డి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై నర్సిములు, మండల బీసి జనరల్ సెక్రటరి ఆనందచారీ, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ళగోపాల్, మాజీ సర్పంచ్ ఎర్రబాలప్ప, పడగల్ల రవిందర్, మాజీ వార్డు సభ్యులు మల్లేశం, నయీమ్, కోహీర్ రవిశంకర్, విఠల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సలావుద్దీన్(సలీమ్)కు ఉత్తమ కోకిల బిరుదు పురస్కారం


ఉత్తమ కోకిల బిరుదు పురస్కారాన్ని అందుకుంటున్న సలావుద్దీన్

**బంట్వారం, మార్చి 25 (ప్రభాతవార్త) :** ఆదివారం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక, కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన 'జానపద స్వరగానం' కార్యక్రమంలో బంట్వారం మండలం, బోపునా రం గ్రామ జానపద కళాకారుడు డా.సలావుద్దీన్ 'ఉత్తమ కోకిల' బిరుదును సొంతం చేసుకున్నాడు. కళా, సాస్కృతిక రంగాలలో అనేక మంది కవులు, కలాకారులు పాల్గొనగా, డాక్టర్ సలావుద్దీన్ జానపద పాటలతో అలరించి ప్రధమస్థానంలో నిలిచారు. గత కొంత కాలంగా ఈయన జానపద కళా రంగంలో తన ప్రతిభను కనబరుస్తు వస్తున్నాడు. ఇప్పటికే అనేక ప్రదర్శనలతో వివిద ప్రశంసలను పొందారు. తన కళా నైపుణ్యంతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, డిల్లీ తదితర రాష్ట్ర స్థాయిలో అవార్డులను సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం తిరుపతిలో జరిగిన జానపద స్వరగానంలో ఆచార్య కుసుమకుమారి ఎస్ కే. యూ నివర్సిటీ ప్రొపెసర్, రాష్ట్ర కార్యదర్శి జైపాల్, కవిత్రి ఉషరాణి వారి చేతుల మీదుగా ఉత్తమ కోకిల బిరుదు పురస్కారన్ని అందుకోవడం జరిగింది. ఈ బిరుదును సాదించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు అభినందిస్తున్నారు.

## పీఎం విశ్వకర్మయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**ఘట్‌కేసర్, మారి ్చ 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం చేతివృత్తుల కార్మికులకు అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా లక్ష రుపాయల ఋణం పొందడానికి అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న గౌడ సంఘం కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు అర్హులైన వృత్తిదారులు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆధార్‌కార్డు (తెలంగాణ), బ్యాంక్ ఖాతా పాస్ బుక్, ఆధార్‌కార్డు లింక్ ఉన్న పోన్‌నంబర్ తీసుకువచ్చి విశ్వకర్మ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వడ్రంగి, బోట్‌తయారీ, బంగారం, వెండి పని చేసేవారు, కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగళి, టైలర్, రాళ్లు కొట్టేవారు, రాతి విగ్రహాలు చేసేవారు, బొమ్మలు చేసేవారు, చేపల వలలు అల్లేవారు, బుట్టలు, చాపలు తయారీ, మేస్త్రీలు, ఇటుకలు, సిమెంట్ పని చేసేవారు. సంగరి పని చేసేవారు నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి 5 నుంచి 7 రోజుల పాటు వృత్తి పనిపై ప్రాథమిక శిక్షణ ఇచ్చి రూ.రూ.15,000ల పనిముట్లు ఇస్తారని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేతలు

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**చౌడపూర్ మార్చి25,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు బందయ్య ఆధ్వర్యంలో బిజెపి ముఖ్యనా యకులు, బూత్ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల ఇన్‌చార్జ్ గణపురం వెంకటయ్యలు హాజరై మాట్లాడారు...బూత్ కమిటీలను త్వరగా పూర్తి చేసి ప్రతి బూత్‌లో కార్యకర్తలు కష్టపడి పని చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వచ్చే విధంగా పనిచే యాలని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అప్‌కి బార్ మోడీ సర్కార్ నినాదంతో ప్రతి బూత్ కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్య దర్శిలు రాజ శేఖర్, రామాంజనేయులు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న మల్లికా ర్జున్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాసయ్య, సీనియర్ నాయకులు పురు షోత్తం, జనార్ధన్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు వెంకటేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్, యువమోర్చా మండల అధ్యక్షుడు శరత్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు పాండు నాయక్, బూత్ అధ్యక్షుడు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అక్రమంగా విక్రయిస్తున్న అల్ప్రాజోలం పట్టివేత

### రూ.13లక్షల అల్ప్రాజోలం, 3సెల్‌పోన్లు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న అల్ప్రాజోలం

**కొత్తూర్, మార్చి 25, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక పరిదిలోని కొత్తూర్ ఇండస్ట్రీ ఏరియాలో అక్రమంగా 1030కిలోల అల్ప్రా జోలం తరలిస్తున్న ముగ్గురిని పోలీ సులు అరెస్ట్ చేశారు. దాని విలువ సుమారు రూ.13లక్షలు ఉంటుందన్నారు. ముగ్గురు నింధి తులు శరత్‌బాబుగౌడ్, అనిల్‌గౌడ్, బి. సుధాకర్‌లను అదుపులోకి తీసుకు న్నారు. ముగ్గురు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో అక్రమంగా డబ్బు సంపాదించేందుకు నాగర్‌కర్నూల్, మహ బూబ్‌నగర , జడ్చర్ల, హైదరాబాద్‌లతో పాటు అనేక ప్రాంతాలలో నిషేదిత అల్ప్రాజోలం విక్రయిస్తూ, అక్రమ సంపా దనానికి అలవాటు పడ్డారన్నారు. ఈ మత్తు పదార ్థం మల్లు పానీ యాలకు అలవాటు పడ్డ వారి కల్లులో కల పడానికి విక్రయిస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి మూడు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకుని, వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.


ఆర్టీసీ కాలనీలో హోలీ వేడుకలను జరుపుకుంటున్న చిన్నారులు

## హోలీ.. ఆనందాల కేళీ

### ఘనంగా హోలీ వేడుకలను జరుపుకున్న చిన్నారులు

**షాద్‌నగర్, మార్చి 25, (ప్రభాతవార్త) :** అన్ని రంగులు ఉంటేనే ప్రకృతికి అందం... అన్ని మతాలు కలిసి ఉంటేనే దేశానికి అందం... చిన్న పెద్ద కలిసి ఆడితేనే హోలీకి అందం అన్నట్లు హోలీ పర్వాదినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులు, పెద్దలు ఒక్కటై ఘనంగా హోలీ సంబరాలను జరుపుకున్నారు. హిందు సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే హోలీ వేడుకలను సోమవారం గ్రామాలు పట్టణాల్లో అంగరంగవైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాల్లో మునిగిపోయారు. డప్పు వాయిద్యాలతో పట్టణ, గ్రామ పురవీధులల్లో అందరు కలిసి ఆటపాటలతో చిందులు వేస్తు ఆహ్లాదాకరంగా నిర్వహించుకున్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు తమ తమ పరిదిలో కార్యకర్తలు, అభిమానులతో హోలీ సంబరాల్లో భాగస్వాములయ్యారు. అంతకు ముందు ఆదివారం అర్ధరాత్రి నుంచే ఆయా గ్రామాల్లో, వీధులలో కామ దహన కార్యక్రమాలు చేపట్టి ఒకరి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తెల్లవారు జాము నుంచే వీధుల్లో చిన్నారుల సందడి మొదలైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, అంజయ్యయాదవ్, జడ్పీటీసీలు తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డిలు, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ వేడుకల్లో ఎక్కడ కూడా ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గల్లీల్లో గస్తీలు నిర్వహిస్తు పకడ్బందీగా విధులు నిర్వహించారు.

### ఆర్టీసీ కాలనీలో....

షాద్‌నగర్ పట్టణ పరిధిలోని 8వ వార్డులో ఉన్న ఆర్టీసీ కాలనీలోని చిన్నారులు అందరు ఒక్క చోట చేరి హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హుషారుగా కేరింతలు కొడుతూ డ్యాన్సులు చేశారు. చిన్నారుల హోలీ వేడుకలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అందరూ సమానమే అన్న విధంగా చిన్నారులంతా ఏకమై హోలీ వేడులకను వైభవంగా జరుపుకోవడం అభినందనీయం. తమ స్నేహితులతో కలిసి కాలనీలోని పురవీధుల వెంట రంగు నీరు పట్టుకొని తిరుగుతు పరస్పరం రంగులు, నీరు చల్లుకున్నారు.

## చిన్నారుల ముందు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా మెలగాలి

**-లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ , ఫిలాంత్రపిస్ట్ జగన్‌మోహన్‌రెడ్డి**




సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగిస్తున్న విద్యార్థులు

**కుత్బుల్లాపూర్, మార్చి 25 ప్రభాతవార్త :**
తల్లిదండ్రులు తమ పిల్లలముందు బాధ్యతతో ఉంటేనే సమాజం గర్వించదగ్గ పౌరులుగా మారుతారని లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్, ఫిలాంత్రపిస్ట్ జె.జగన్ మోహన్‌రెడ్డి సూచించారు. చింతల్ పద్మానగర్ రింగ్‌రోడ్డులో గల మెమోరీస్ ఆఫ్ ఫ్యూచర్‌కిడ్స్ వార్శికోత్సవం ఎల్ఎస్ ఫంక్షన్‌హాలులో పాఠశాల డైరెక్టర్ కె.ఆరుణారెడ్డి ఆధ్వర్యంలో ఎంఎఫ్‌కెస్ ఆనివల్ ఫెస్ట్ 2024ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చెల్ మల్కాజిగిరి ట్రస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రుల ప్రవర్థనను సునిషితంగా పరిశీలించి తమ భవిషత్‌ను విద్యార్థులు రూపొందించుకుంటారని అన్నారు. తల్లిదండ్రులు చెప్పేమాటల్లో అబద్దాలు, అంబద్ధ విషయాలు వుంటే బాల్యం నుండే విద్యార్థులు అలవర్చుకుంటారనే స్పృహతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ట్రస్మా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి, మెదటి, రెండవ తరగతి విద్యార్థులతో నిర్వహిస్తున్న మెమోరీస్ ఆఫ్ ఫ్యూచర్‌కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన వివిధ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి విజయలక్ష్మి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కల్చరల్ ఫ్రైడ్, ట్రెడిషనల్ అటియర్ లోభాగంగా వివిధ నృత్యాలు తల్లిదండ్రులు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆరట్టు వేడుకలు..



అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పండితులు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త**
అయ్యప్ప స్వామి జన్మదినం ఆరట్టు జరుపుకునే ప్రత్యేక రోజున కూకట్‌పల్లి హస్బెస్టాస్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో, పుష్పాలతో అభిషేకం, మధ్యాహ్నం అన్న ప్రసాదాల కార్యక్రమం, సాయంత్రం కలశపూజ, పడిపూజ, భజన, అనంతరం తీర్థప్రసాదాలు, అల్పాహారం మొదలగు కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులచే, రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ అత్యంత ముఖ్యమైన రోజు అయ్యప్ప స్వామి వారి జన్మదినం ఆరట్టు స్వామి వారు శబరిమల సన్నిధానం నుండి పంబ నదీ దగ్గరకు ఏనుగు అంబారీపైన వస్తారని పంపానదిలో స్వామివారికి పంబ ఆరట్టు నిర్వహిస్తారన్నారు. స్వామి వారు తిరిగి సన్నిధానం చేరుకుంటారు. స్వామి వారికి ఆరట్టు నిర్వహించే కొలను పంబ నది దగ్గర మనం పంబ గణపతికి వెళ్ళే మెట్లు ఎదురుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వీరేందర్, రాజేష్, కమల్నాథ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నార్సింగిలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం : నర్సింహా

**నార్సింగి, మార్చి 25 ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఓమ్ కన్వెన్షన్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహిస్తున్నామని ఆ పార్టీ అధ్యక్షులు రామేశ్వరం నర్సింహ్మా తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మున్సిపాలిటీల చైర్మన్‌లు, పార్టీ మున్సిపల్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరువతారని వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహం, ప్రచారాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని నర్సిహ్మా తెలిపారు. ఈ సమావేశంకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరళి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అయ్యప్ప స్వామి పూజా మహోత్సవంలో పాల్గొన్న రాజేశ్వరరావు



అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాజేశ్వరరావు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త**
కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి వారి ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని పురష్కరించుకుని ఏర్పాటు చేసిన పూజా మహోత్సవంలో దేవాలయ ధర్మకర్త, బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి యోగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాలొ ్గంటున్నారని, అయ్యప్ప స్వామి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉంటా యన్నారు. ప్రతి పండుగను ఆనందగా జరుపుకోవాలని, ప్రతి ఒక్క భక్తుడికి పూజ కార్యక్రమంలో పాల్గొనెల ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో వైభవంగా హోలీ మహోత్సవాలు



హోలీ మహోత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో హోలీ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన హోలీ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు తోకల శ్రీశైలం రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయులు పాల్గొన్నారు. జిహెచ్‌ఎంసికి చెందిన పారిశుద్ధ్య పనుల కార్మికులు కార్పొరేటర్‌కు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజశారు. కాగా హిందీ భాషీయులు ఎక్కువగా ఉన్న అత్తాపూర్, కాటేదన్, ఉప్పర్‌పల్లి ప్రాంతాలలో సోమవారం హోలీ మహోత్సవాలు వైభవంగా జరిగాయి.

# నగరంలో హోలీ పండుగ...గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు

**బేగంబజార్, మార్చి25 ప్రభాతవార్త:**
హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోని పలు చోట్ల ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా గట్టి పోలీసు బందో బస్తును ఏర్పాట్లు చేశారు. గోషామహల్ నియోజకవర్గంలోనిఅబిడ్స్, అఫ్జల్‌గంజ్, బేగంబజార్, షాహినాయత్‌గంజ్, సుల్తాన్‌బజార్, మంగళ్‌హాట్, హాబీబ్‌నగర్ తదితర పోలీస్ స్టేషన్ల ప్రాంతాలలోని చౌరస్తాలలో పోలీసు పికెట్లు ఏర్పాట్లు చేశారు. జరిగే కాముని దహనం జరిగే ప్రాంతాలలో కూడా పోలీసు పికెట్లను నియమించారు. రంగులు తమ బస్తీల్లో చల్లుకోవాలని రోడ్లపై రంగులు చల్లుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీస్ కమీషనర్ ఆదేశాలు జారీ చేయడంతో ఆయా పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు కాముని దహనం చేసే ప్రాంతాలలో పోలీసు పికెట్లను నియమించి బందోబస్తును పర్యవేక్షించారు. తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎస్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, ప్రధాన కార్యదర్శి సూర్య శుక్లా, పలువురు హోళి వేడుకల్లో పాల్గొన్నారు. హోళిపండుగను పురస్కరించుకుని నగరంలోని ప్రధానమార్కెట్‌లో రకరకాల రంగులను జోరుగా వినియోగదారులు కొనుగొలు చేస్తున్నారు. కోఠి, అబిడ్స్, సుల్తాన్‌బజార్, బడిచౌడి, అఫ్జల్‌గంజ్, నాంపల్లి, బేగంబజార్, గౌలిగూడ, పురానాపూల్, గోషామహల్, మంగళ్‌హాట్ తదితర ప్రాంతాలలో కాముని దహనం చేశారు. దీనికితోడుకోఠి, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, బడిచౌడి, సుల్తాన్‌బజార్, దూల్‌పేటతదితర ప్రాంతాలలోని కొనుగొలుదారుల



హోళి వేడుకలల్లో పాల్గొన్న సేనా ప్రతినిధులు ఎస్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

కోసం రకరకాలైన రకరకాలైన రంగులను విక్రయిస్తున్నారు. ఈ రంగులను 15 రూపాయలనుంచి మొదలుకుని 100 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. హోళి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకుగాను యువతీ యువకులతో దుకాణాలుకిటకిటలాడుతున్నాయి బేగంబజార్, బర్తన్‌బజార్, ఫీల్‌ఖానా, గౌలిగూడ, అబిడ్స్ , సుల్తాన్‌బజార్, కోఠి, పాన్‌మాన్‌టేక్కిడి, కందస్వామిలైన్ తదితర ప్రాంతాలలో రకరకాలైన గులాల్‌పొడర్లు, సునేర్, పిచ్‌కారిలను జోరుగా విక్రయించారు. కాగా హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోని పార్ధికులస్థులు రెండు రోజుల పాటు కుటుంబసమేతంగా హోళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పార్ధికులస్థులు హోళి పండుగను పరస్పరం రంగులు చల్లుకుంటారు. నగరంలోని పార్ధికులస్థులలో కాళివాలా, చౌకాట్‌వాలా, నకట్‌వాలా, శక్తివాలా తదితర పేర్లతో నివసించే వారు అధికంగా నగరంలో సీజన్ల పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. నిజాం పరిపాలనలో సైనికులు పని చేయడంతో వారికి నిజాం రాజు నగర శివారు ప్రాంతంలోని జల్‌పల్లి గ్రామంలో వందల ఎకరాల భూమిని ఉచితంగా పార్ధికులస్థులకు వ్రాసి ఇచ్చారు. ఈ నేపథ్యంతో జల్‌పల్లి గ్రామంలో అమ్మవారి ప్రతిష్టించినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. ప్రతి యేటా హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోనే రాష్ట్రంలోని వివిధ జిల్లాలో నివసించే పార్ధికులస్థులు నగరానికి చేరుకుని జల్‌పల్లి గ్రామానికి పెద్ద ఎత్తున్న కుటుంబ సమేతంగా తరలి వెళ్లి వారి కులదేవతాల ముందు మేకలను బలి ఇవ్వడం జరుగుతుంది. కుటుంబ సమేతంగా అక్కడికి చేరుకుని కుల పెద్ద సమక్షంలో పూజలను చేయడం ఆనవాయితీగా వస్తుందని పలువురు పార్ధికులస్థులు తెలిపారు. హోళి పండుగను ఆనందత్సోవాల మధ్య జరుపుకుంటారు. గతాన్ని మరిచి పరస్పరంతో స్నేహ సంబంధాలతో ప్రశాంత జీవితం గడపాలన్నదే హోళి పండుగ ముఖ్య ఉద్దేశ్యం

# సాహిత్య సామాజికసేవ ఎంతో అవసరం

**-సివిల్‌కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీకుమారి**

**నాంపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**
నేటి సమాజంలో ప్రతీఒక్కరిలో సామాజిక, సాహిత్యసేవలు ఎంతో అవసరమని సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆశీష్ సాహిత్య సమాజ సేవా ట్రస్ట్ లోగోను ఆమె ఆవిష్కరించి ట్రస్టు చేసే సామాజిక సేవా కార్యక్రమాలను సవివరపరిచారు. ఎంవివిటి ఆశిష్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత్ వికాస్ పరిషత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యవీణ రచించిన రామంభజే పుస్తకాన్ని పూర్వ రాష్ట్ర గనులశాఖ డైరెక్టర్ వి.డి.రాజగోపాల్ గంట మనోహరారెడ్డి, దీపక్‌న్యాతి, వెంకటస్వామినాయుడు, రామకృష్ణ చంద్రమౌళి, సూర్యప్రకాష్‌రావు, రాధాకుసుమ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సాహితీ వీణా కుసుమాలు వార్షికోత్సవం సందర్భంగా వర్ల వేణుగోపాల్‌రావు అధ్యక్షతన 30మంది కవులతో కవిసమ్మేళనం ఆసక్తికరంగా సాగింది. చివరిగా కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ఆశీష్, విజ్ఞత, అనీష్, శైలజ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సేవాట్రస్ట్ లోగోను ఆవిష్కరిస్తున్న అంజనీకుమారి, రాజగోపాల్, మనోహరరెడ్డి తదితర అతిథులు

## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా 30న రాష్ట్ర సదస్సు

**-హాజరు కానున్న వామపక్షాల రాష్ట్ర నాయకులు**

**చిక్కడపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని వామపక్షాలు విమర్శించాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శ తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత జెవి.చలపతిరావు, ఎంసిపిఐ(యు) నేత గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రమేశ్‌రాజా, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానకీ రాములు, ఎస్‌యుసిఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బి.నరేందర్‌రెడ్డిలతో కూడిన ఒక సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించే కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇస్తున్నారే తప్ప ప్రజాజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. మతోన్మాద విధానాలను ముందుకు తెస్తోందని, నియంతృత్వ విధానాలను అమలు చేస్తోందని, ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతోందని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కూడా ఈడీ, ఐటి దాడులతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని, రాజ్యాంగ విరుద్ధంగా 'పౌరసత్వ సవరణ చటనం-2019(సిఏఏ)ను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి ప్రజావ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ 11 వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో మార్చి 30న ఉదయం 10 గంటలకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించబోతున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం, కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని, ఈ సదస్సులో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాట్లు పట్ల హర్షం

**-ఒసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి

**సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామమని ఒసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఓసిలకు ప్రత్యేక ట్రస్టును అమలుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైందని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెడ్లను పూర్తిగా విస్మరించి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. పేద రెడ్లను ఆదుకునేందుకు రూ. 2 వేల కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామిరెడ్డి, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రామికవర్గం కోసం పోరాడిన కృషీవలుడు పొట్లూరి

**ఎఐటియుసి నేత ఉజ్జిని రత్నాకర్‌రావు**

**సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త :**
అసాధారణమైన ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, శ్రామికవర్గం కోసం జీవితాంతం పోరాడిన కృషీవలుడు పొట్లూరి నాగేశ్వరరావు అని ఎఐటియుసి నేత ఉజ్జిని రత్నాకర్‌రావు కొనియాడారు. హైదరాబాద్, హిమాయత్‌నగర్, ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం, సత్యనారాయణరెడ్డి భవన్‌లో సోమవారం పొట్లూరి నాగేశ్వర్‌రావు 16వ వర్థంతి సభ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పొట్లూరి చిత్రపటానికి రత్నాకర్‌రావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, కార్యదర్శి బి.వెంకటేశం తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రత్నాకర్‌రావు మాట్లాడుతూ మెరుగైన సామాజిక భద్రతా చర్యల కోసం జరిగిన అనేక పోరాటాలకు పొట్లూరి నాగేశ్వర్‌రావు నాయకత్వం వహించాడన్నారు. డా. రాజ్ బహదూర్‌గౌర్, కె.ఎల్.మహేంద్ర వంటి ట్రేడ్ యూనియన్ దిగ్గజాల స్ఫూర్తితో సంఘటిత, అసంఘటిత రంగాలల్లోని కార్మికుల హక్కుల కోసం పొట్లూరి ఉద్యమాలు నిర్మించేవారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు బి.వెంకటయ్య, ఎండి ఒమర్‌ఖాన్, కొంరెల్లి బాబు, లతీఫ్, కృష్ణ, జగన్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.



ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ముందు హోలి ఆడుతున్న విధ్యార్థులు

## బాలానగర్‌లో యువకుడి హత్య..

**-గంజాయి తాగించి హత్య చేసిన స్నేహితుడు**

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త**
స్నేహితుడిని ఇంటి నుంచి తీసుకెళ్ళిన యువకుడు గంజాయి తాగించి గొడవపడి కత్తితో పొడిచి హత్య చేసిన ఉదంతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సుమిత్రానగర్‌కు చెందిన పులి ప్రణీత్ తేజ (20), సమీర్ (20) చిన్ననాటి స్నేహితులు. వీరిద్దరు చిల్లర దొంగతనాలు చేస్తూ జులాయిగా తిరుగుతూ గంజాయి, మద్యానికి బానిసలయ్యారు. ఇటీవల ప్రణీత్ తన స్నేహితుడు సమీర్ తల్లి విషయంలో దుర్భాషలాడాడు. తరుచూ కామెంట్ చేస్తుండడంతో పలుమార్లు వద్దని వారించినా మార్పు కనిపించలేదు. పగ పెంచుకున్న సమీర్ ఎలాగైన ప్రణీత్‌ని చంపేయాలని నిర్ణయించుకున్నాడు. జేబులో కత్తి పెట్టుకుని గంజాయి తీసుకొని ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో తేజ ఇంటికెళ్ళాడు. బటయటికి వెళ్దామని చెప్పడంతో తేజ అతనితో వెళ్ళాడు. ఏపీహెచ్ కాలనీ మైదానంలో పార్కింగ్ చేసి ఉన్న ఓ ప్రైవేట్ బస్సులో ఇద్దరూ ఎక్కి సాయంత్రం వరకు గంజాయి తాగారు. తర్వాత తేజ ప్రవర్తన విషయాన్ని సమీర్ ప్రశ్నించాడు. మైకంలో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి తీవ్ర ఘర్షణకు దారి తీసింది. దీంతో సమీర్ కత్తితో ప్రణీత్ పొట్టలో పలుమార్లు కసితీరా పొడిచాడు. ప్రాణాలు కోల్పోయాడని ధృవీకరించుకున్నాక వెళ్ళిపోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టు నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. హత్యకు కారణం ఇదేనా? ఇంకేమైనా కారాణాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

## ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యం..

**కొంపల్లి, మార్చి 25, ప్రభాతవార్త**
ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సరానందిని ఎంక్లేవ్ బాప్టిస్ట్ చర్చ్ కాలనీ, ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న డి.నవీన్ (41) ప్రైవేట్ ఎంప్లాయిగా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 7గంటలకు తను నివసిస్తున్న అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కొంత సమయం తరువాత వాళ్ళ కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు తన మొబైల్‌కి ఫోన్ చేసినా ఫోన్ స్విచ్ఆఫ్ అని వచ్చింది. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌ని అడగగా నవీన్ అనే వ్యక్తి సాయంత్రం 7గంటలకు నడుచుకుంటూ బయటికి వెళ్లినట్లు తెలిపాడు. తన గురించి చుట్టు ప్రక్కల వెతికిన ఆచూకీ లభించలేదు. వాళ్ళ బంధుమిత్రులకు ఫోన్ ద్వారా విచారించగా అక్కడికి రాలేదని తెలిపారు. నవీన్ అన్న డి.సురేష్ వీర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చార్మినార్‌లో ఘనంగా హోలీ వేడుకలు



హోలీ వేడుకల్లో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కె.మాధవి లత

**చార్మినార్, మార్చి 25 ప్రభాతవార్త :**
పాతబస్తీ చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాలలో సోమవారం హోలీ వేడుకలను ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకున్నారు. మార్వాడీలు, రాజస్థానీలు, గుజరాతీలు, హర్యానీలు, బెంగాలీలు ఎక్కువగా నివాసం ఉంటున్న ఘాన్సీబజార్ డివిజన్‌లో సోమవారం హోలీ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఘాన్సీబజార్ డివిజన్‌లో హోలీ పండుగ వాతావరణం కనిపించింది. కబూతర్‌ఖానాలో మహేశ్వరీ సమాజం ఆధ్వర్యంలో జరిగిన హోలీ మహోత్సవాలలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్ధి కె.మాధవి లతతో పాటు పలువురు పాల్గొన్నారు. పాతబస్తీలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీ కాంత్ పురానాపూల్‌లో జరిగిన హోలీ వేడకల్లో నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చార్మినార్ కాంగ్రెస్ నాయకులు



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్

**చార్మినార్, మార్చి 25 ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ కలిసి నియోజకవర్గం సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముజీబుల్లా షరీఫ్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మతోన్మాతులకంటే ప్రమాదం మందకృష్ణ

**- మాలమహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ**

**నాంపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**
దేశంలో అణగారిన కులాల ప్రజలను మనుషులుగా మార్చిన అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటూ పార్లమెంటు, బయట బహిరంగసభలో బిజెపి, కేంద్రమంత్రులు మాట్లాడుతున్నా మాదిగలు బిజెపికే ఓట్లెయ్యమని చెబుతున్న మందకృష్ణ మతోన్మాదులకంటే ప్రమాదమని మాలమహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ఆవేదన వ్యక్తపరిచారు. దేశ ప్రభుత్వరంగ సంస్థలను ఆదాని అంబానీలకు మోదీ, అమిత్‌షా బంధువులకు అమ్మిన తర్వాత రిజర్వేషన్లు ఎక్కడవున్నాయో తెలంగాణ దళిత ప్రజలకే కాక మొత్తం అణగారినవర్గాలకు చెప్పాల్సిన బాధ్యత ఆయనమీదే ఉందన్నారు. దయచేసి మాదిగ సోదరులు మందకృష్ణ బిజెపి ఏజెంట్ అని తెలుసుకొని మోసపోవద్దని కోరారు.

## జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

**మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు శ్మశాన వాటికలో ఆత్మహత్యకు పాల్పడిన సోమవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కధనం ప్రకారం.......ఇన్‌స్పెక్టర్ వెంకట్ రాంరెడ్డి కథనం ప్రకారం......సిక్‌చావనీ ప్రాంతానికి చెందిన యశ్ ప్రీత్ సింగ్ (19) వృత్తి రీత్యా వెల్డర్. మానసిక స్థితి సరిగ్గా లేనందున జీవితంపై విరక్తి చెందిన యశ్‌ప్రీత్ సింగ్ సోమవారం హుడాకాలనీలో ఉన్న శ్మశాన వాటికలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని యశ్‌ప్రీత్‌సింగ్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు మృత దేహాన్ని అప్పగించారు. ఈ కేసును అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హోలీ సందర్భంగా బెల్టు షాపులు, కిరాణా షాపులపై దాడులు

**-అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్ళ స్వాధీనం..కేసులు నమోదు**




మీర్‌పేట్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం కాటూన్లు

**సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త:**
హోలీ సందర్భంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులు, కిరాణా దుకాణాలపై మీర్‌పేట్ పోలీసులు దాడులు చేసి 312 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని నిందతులపై కేసులు నమోదు చేశారు. ఇన్స్‌పెక్టర్ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం హోలీ పండుగను పురస్కరించుకొని మీర్‌పేట్ పోలీసులు పిఎస్ పరిధిలో మద్యం విక్రయాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సాయినగర్, జిల్లెలగూడ, మీర్‌పేట్, నందనవనం ప్రాంతాల్లో జరిపిన రైడ్స్‌లో బెల్టు షాపులు, కిరాణాషాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్న గుర్తించారు. ఈ మేరకు మొత్తం 236 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని బాధ్యులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బెల్టు దుకాణాలపై ఎస్ఓటి పోలీసుల దాడులు

### అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

### చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్‌కుమార్ హెచ్చరిక

**చేవెళ్ళ, మార్చి 25, ప్రభాతవార్త** చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు బెల్టు దుకాణాలపై ఎస్ఓటి పోలీసులు దాడులు చేసి అక్రమంగా విక్రయిస్తున్న మద్యంను స్వాదీనం చేసుకున్నామని చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. సోమవారం చేవెళ్ల మండలం ఈర్లపల్లి గ్రామంలోని మల్లేశం కిరాణా దుకాణంలో 9.72 లీటర్‌లు, కందవాడ గ్రామంలో జై శ్రీరాం కిరాణ దుకాణంలో 6.3 లీటర్‌లు, శివ పార్వతి కిరాణా దుకాణంలో 5.33 లీటర్‌ల మద్యంను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు దుకాణాలపై కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. అక్రమంగా మద్యంను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్‌కుమార్ హెచ్చరించారు.

## కాచవాని సింగారం బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరిక



బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరిన కాచవాని సింగారంకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్తలు సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో కాచవాని సింగారం గ్రామానికి చెందిన రామకృష్ణ, బుర్ర రఘు గౌడ్, సత్యనారాయణ, వినయ్, నవీన్ యాదవ్, వెంకన్న, మహేశ్, కిరణ్, ప్రశాంత్, ఆకాశ్, రాజు, నవీన్ ముదిరాజ్ తదితరులు శామీర్‌పేట్‌లోని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఇంటికి వెళ్లగా పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో బీజేపీ జెండా ఏగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బస్వరాజ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్, కాచవాని సింగారం గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన సొంత గ్రామస్థులు



క్యామ మల్లేష్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు, నాయకులు

**ఆదిభట్ల మార్చి25, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ నుండి భవనగిరి పార్లమెంట్ టికెట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ క్యామా మల్లేష్‌కి ఇవ్వడంతో క్యామ మల్లేష్ సొంత గ్రామమైన శేరిగూడ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తలు, పెద్దలు యువకులు అందరూ క్యామ మల్లేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... శేరిగూడ గ్రామం నుండి ఇంతకుముందు 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిల్చున్న క్యామ మల్లేష్ చాలా చిన్న మెజార్టీతో ఓడిపోవడం మళ్లీ ఇన్ని సంవత్సరాల తర్వాత కెసిఆర్ గుర్తించి భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇప్పించడం అభినందించాల్సిన విషయమని అన్నారు. అనంతరం క్యామ మల్లేష్ మాట్లాడుతూ... కెసిఆర్ నాపై నమ్మకం ఉంచి పార్లమెంట్ టికెట్ ఇప్పించడం ఎంతో ఆనందకరమైన విషయమని యువకులు, కార్యకర్తలు అందరూ కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. కౌన్సిలర్ అల్వాల్ వెంకటరెడ్డి, అంజిరెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణా రెడ్డి, ఆసిని శివశంకర్, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మాదుగుల అంజిరెడ్డి, ప్రవీణ్, కుమార్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యంనంపేట్ వాసికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్‌ను యంనంపేట్‌కు చెందిన తిరుపతిరావుకు అందజేస్తున్న వజ్రేశ్ యాదవ్

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ యంనంపేట్‌కు చెందిన పినబాకల తిరుపతిరావుకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 58 వేల 500 చెక్కును సోమవారం మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జ్ వజ్రేశ్ యాదవ్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బాధితుడికి అందజేశారు. మున్సిపల్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**షాద్‌నగర్, మార్చి 25, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి రైల్వే గేట్ సమీపంలోని రైలు పట్టాలపై సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. మృతదేహం పూర్తిగా నుజ్జునుజ్జుగా కావడంతో గుర్తుపట్టలేని విధంగా మారింది. గమనించిన స్థానికులు రైల్వే అధికారులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### స్టెమ్.ఎస్ డీజీల ద్వారా గ్రామీణ పిల్లలను భవిష్యత్తుకు సిద్ధం

షెల్ ఇండియా మద్దతుతో తెలంగాణ ప్రభుత్వంతో కలిసినవరంగల్‌లోని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో ఎన్ఎక్స్‌ప్లోరర్స్ కార్నివాల్‌ని స్టైల్ ఫౌండేషన్ నిర్వహిం చింది. కార్నివాల్ సందర్భంగా సిక్తాపట్నాయక్ ఐఎఎస్ కలెక్టర్‌అండ్ జిల్లా మేజిస్ట్రేట్ హన్మకొండ మనోహర్‌రెడ్డిప్రాంతీయ సమన్వయ అధికారి ఎంజేపి పాఠశాలలు పూర్వవరంగల్‌వి. రాధ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాసచారి జిల్లా సైన్స్ అధికారి హన్మకొండ డాక్టర్‌శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాకు చెందిన జిల్లా సైన్స్ అధికారి వంటి వారు హాజరు కావటంతోపాటుగా ప్రదర్శనలో ఉన్న ఉత్తమ శాస్త్రీయ నమూనాలు స్థిరమైన ఆలోచనలను ఎంపిక చేసి ఈ ప్రదర్శనలో పాల్గొన్న పిల్లలను ప్రోత్సహించారు.



హోలీసంబురాల్లో రంగులు పూసుకుంటున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, నాయకులు



బొంపల్లిలో హోలీ సంబరాల్లో యువకులు



మోత్కుపల్లి గ్రామంలో రంగులతో యువకులు



హోలీ సంబురాలు జరుపుకుంటున్న యువకులు

# హోలీ రంగేళీ

## రంగుల పండుగ సంబరాల్లో యువకులు, ప్రజలు

**పూడూరు మండలంలో ..**

పూడూరు, మార్చి 25, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో హోలీ పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



తలకొండపలిలో హోలీ సంబురాల్లో పాల్గొన్న గ్రామస్తులు, నాయకులు

ఆదివారం రాత్రి కామదాహనం కార్యక్రమాలను నిర్వహించిన ఆయా గ్రామాల్లో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కుల, మతాలకు అతీతంగా చిన్నా, పెద్దా తేడాలు లేకుండా మహిళలు, పురుషులు వివిధ రకాల రంగులను చల్లుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎక్కడచూసిన రంగులు చల్లుకొని కేరింతలు చేస్తూ యువత ఉత్సాహంగా కనిపించింది.

**దోమ మండలంలో..**

**దోమ, మార్చి 25 ప్రభాతవార్త** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో హోలీ సంబురాలు ఘనంగా జరిపారు. యువతీ, యువకులు రంగులు చల్లుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదివారం నాడు రాత్రి కామదహనం జరిపి సోమవారం నాడు హోలీ జరిపారు. డప్పుచప్పుల్లు, బ్యుండు మేళాలతో ఊరేగింపు చేసి కేరింతలతో రంగులు చల్లుకుంటు ఒకరికి ఒకరు రంగులు వేసుకున్నారు. మండల పరిధిలోని బొంపల్లి, దోమ, బాస్పల్లి, దాదాపూర్, శివారెడ్డిపల్లి, దొంగయెన్కెపల్లి, గూడూర్, మోత్కూర్, అయినాపూర్, కిష్టాపూర్ పాలెపల్లి, ఉట్‌పల్లి గ్రామాలలో యువకులు చిన్నారులు పెద్దలతో పెద్దఎత్తున హోలీ పండుగ జరుపుకున్నారు.

**కోట్‌పల్లిలో..**

**కోట్‌పల్లి, మార్చి 25, ప్రభాతవార్త;** మండల కేంద్రంతో పాటు మోత్కుపల్లి, రాంపూర్, బార్వాద్, జిన్నారం, కరీంపూర్, నాగసాన్‌పల్లి, తదితర గ్రామాలల్లో సోమవారం నాడు హోలీ సంబరాలల్లో చిన్నారులు రంగురంగుల తో మునిగి తేలారు. ఉదయం చిన్నారులు, యువకులు రంగులతో అడుకుంటూ ఒక్కరికొక్కరు చల్లుకున్నారు. మోత్కుపల్లి గ్రామంలో యువకులు పెద్ద ఎత్తున్న ర్యాలీగా వచ్చి రంగులతో ఉత్సహంగా రంగులు చల్లుకుంటూ హోలీ అనందంలో మునిగి తేలారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని



హోలీ సంబరాల్లో పాల్గొన్న యువకులు

హోలీ రంగుల పండుగ ప్రకృతి మెచ్చే రంగులతో హోలీని అనందోత్సాహలతో జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో యువకులు రాములు, మొల్లయ్య, సలామన్‌రాజ్, ప్రేమ్‌కుమార్, యువకులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడలో..**

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 25, (ప్రభాతవార్త):** జిల్లెడు



హోలీసంబురాల్లో పాల్గొన్న మహిళలు

చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం హోళి పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగ యువతి, యువకులు, చిన్నా పెద్ద తేడా లేకుండ ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుని హోళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బ్యాండు బాజాలతో గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు కామదహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు తదిరతరులు పాల్గొన్నారు.

**వెల్జాల్‌లో హోలీ సంబరాలు**



ఆమనగల్లులో హోలివేడుకల్లో పాల్గొన్న సంఘసేవకులు పాపిశెట్టిరాము

**తలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి మండలంలోని ఆయా గ్రామాల్లో కాముని పంటల్లో మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సోమవారం ఉదయం కాముని బూడిదతో గ్రామాలలోని పురవీధుల గుండా తిరుగు తూ రంగులు చల్లుకుని చిన్ని పెద్దా తేడా లేకుండా రంగుల్లో మునుగుతూ హోలీ పండుగను నిర్వహించారు. తలకొండపల్లి, వెల్జాల్, గట్టుఇప్పల పల్లి, మెదక్ పల్లి పడకల్ రాంపూర్ గ్రామాల్లోనీ యువతి యువకులు పెద్ద ఎత్తున రంగులు చల్లుకుని హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లులో..**

**ఆమనగల్లు, మార్చి25, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు సోమవారం హోలి పండుగ వేడుకలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సంస్రృకృతి సంప్రదాయాలకనుగుణంగా హోలి వేడుకలు నిర్వహించారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు మహిళలు, పురుషులు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలి వేడుకలు జరుపున్నారు. యువత కేరింతలతో సందడి చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అన్ని వీధులు హోలీ వేడుకలతో సందడిగా దర్శనమిచ్చాయి. ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు హోలీవేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**పోచారం, ఘట్‌కేసర్ గ్రామాల్లో..**

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌తో పాటు ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోళీ పర్వదీనం పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో గ్రామ చౌరాస్తాల వద్ద కామ దహనం చేశారు. హో



గుండ్లపోచంపల్లిలో రంగులు జల్లుకుని హోళిలో పాల్గొన్న యువకులు

లీని పురస్కరించుకుని చిన్న పెద్ద తేడా లేకుండా రంగులతో పాటు రంగు నీళ్ల ఒకరిపై ఒకరు చల్లుకుని హోలీ వేడుకలు జరుపుకున్నారు. యువత కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు.

**బంట్వారం మండలంలో..**

**బంట్వారం, మార్చి 25 (ప్రభాత వార్త) :** సోమవారం హోళి పండగను మండల ప్రజలు ఆనందోత్సవాలతో



మంబాపూర్‌లో హోలీ సంబరాలలో పాల్గొన్న యువకులు

ఘనంగా జరుపుకున్నారు. మండల పరిదిలోని బొపునారం, తొరుమామిడి, బస్వపూర్, రొంపల్లి, యాచారం, మాలసోమారం తదితర గ్రామాల్లో ఉదయమె చిన్న, పెద్ద యువకులు ఆనందోత్సవంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు సంతోషాలను పంచుకున్నారు. తమతమ ఇండ్లలో పిండి వంటలు చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు హోళి సంభురాలను జరుపుకున్నారు.

**మాడ్గులలో..**

**మాడ్గుల, మార్చి25, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. గ్రామలలో ఆదివారం రాత్రి కామదహనం చేశారు. ప్రభుత్వం సోమవారం సెలవు ప్రకటించడంతో గ్రామాలలో హోళీ సంబరాలు అంబరాన్ని అంటాయి. యువకులు, చిన్నారులు



హోలీవేడుకల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

ఒకరినొకరు రంగులు వేసుకుని సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆర్కపల్లిలో మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ఆధ్వర్యంలో యువకులు, నాయకులు పెద్ద ఎత్తున గ్రామంలోని ప్రధాన రోడ్లపై కేరింతలు కొడుతూ హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహణ అధ్యక్షులు సిర్సవాడ శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు దండు శ్రీనివాస్ గౌడ్, నాయకులు దండు శేకర్‌గౌడ్, సిర్స వాడ సతీష్, కల్లు తిర్పతిరెడ్డి, దండు తిర్పతయ్య, కొండురి వెంకటేష్, ఏర్పుల యాదయ్య, ఆకుతోట శివ, ఏలీసా పాల్గొన్నారు.

**దౌల్తాబాద్‌లో..**

**దౌల్తాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమ వారంరోజు ఘనంగా



తిరుమలపూర్‌లో హోలీ వేడుకలు జరుపుకుంటున్న మహిళలు

హోలీ వేడుకలు జరుపుకున్నారు. హోలీ పండుగను ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై మరొకరు రంగులు జల్లుకుని డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి.



హోలీ సంబరాలో పాల్గొన్న యువకులు

**కొడంగల్ రూరల్‌లో..**

**కొడంగల్ రూరల్, మార్చి 25 (ప్రభాత వార్త)ః** హోలీ పండగను కొడంగల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కామదహనంతో సోమవారం తెల్లవారుజాము నుంచే యువకులు, చిన్నారులు రోడ్లపైకి చేరుకొని రంగులు పూసుకుంటూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొడంగల్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలు హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. యువకులు, చిన్నారులు, మహిళలు స్నేహితుల ఇళ్లకు వెళ్లి రంగులు చల్లుతూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

**కొందుర్గులో..**

**కొందుర్గు, మార్చి 25, (ప్రభాతవార్త) :** ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజామున అన్ని గ్రామాల్లోని ముఖ్య కూడళీలలో కాముని దాహనం చేశారు. సోమవారం ఉదయం నుంచి మండలంలోని అన్ని గ్రామాలల్లో పెద్ద, చిన్న తారతమ్యం లేకుండా రకరకాల రంగులను చల్లుకొని ఆనందంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా ఎలాంటి అవంచానీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పర్యావేక్షించారు.

**కొడంగల్‌లో..**

కొడంగల్, మార్చి25 ప్రభాతవార్త హోలీ రంగ హోలీ... చెమ్మకేళీల హోళీ అంటు హోళీ పండుగ సంబరాలను ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని ప్రధాన కూడళ్ళు అంబేద్కర్ చౌరస్తా, కార్గిల్ కాలనీ, వడ్డర్‌గల్లీ, బ్రహ్మణ్‌వాడీ, ఆర్యనగర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో రాత్రివేళల్లో కామదహన ం చేశారు. సోమవారం ఉదయం నుంచే యువకులు, చిన్నారులు, మహిళలు ఒకరిపై మరోకరు రంగులు చల్లుకుంటు హోలీ సంబరాలను జరుపకున్నారు. యువకులు రోడ్లపైకి చేరుకొని కేరింతలు కొడుతు రంగులు చల్లుకున్నారు. గిరిజన మహిళలు పాటలు, నృత్యాలతో ప్రజలను అలరించారు. ఈ సందర్భంగా జీవితం రంగుల మయంగా ఆనందోత్సవాల మధ్య కొనసాగాలంటు హోలీ సంబరాలు ఘనంగా కొనసాగాయి.

**మేడ్చల్‌లో..**

మేడ్చల్, మార్చి 25, ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలో సోమవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. మండలం, పట్టణంతో పాటు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఉదయం నుండే యువకులు, చిన్నారులు రంగులతో ఆటలు ఆడారు. మహిళలు కూడ రంగులు జల్లుకుని హోలీని సంబురంగా జరిపుకున్నారు. పార్టీల కతీతంగా తారతమ్యాలు మరిచి పండుగను జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో వివిద పార్టీల నేతలు పాల్గొన్నారు.



అంకుశాపూర్‌లో హోళీ సందర్భంగా రంగునీళ్లు చల్లుకుంటున్న చిన్నారులు

**చౌడపూర్‌లో..**

**చౌడపూర్ మార్చి25, ప్రభాతవార్త :** హోలి పండుగ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చిన్నారులు, యువకులు సంబరాలను ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగు రంగులను వెదజల్లుకుంటూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, మార్చి 25, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం హోళి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. హోళి సందర్భంగా ఆదివారం రాత్రి కామదహనం చేశారు. సోమవారం ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు పండుగ



కొందుర్గులో హోలీ వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్థులు

శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ హోళి పండుగ మాసంలో ప్రకృతిలో మార్పులు వస్తాయని, చిన్న పెద్ద తేడా లేకుండా ఎంతో ఉత్సహంగాజరుపుకునే పండుగని అన్నారు. ఈ హోళి పండుగ ప్రతిఒక్కరి జీవితాలలో వెలుగులు నింపా



మాడుగులలో రంగుల పండుగ సంబరాల్లో చిన్నారులు, పెద్దలు

లని, సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అన్నారు.

**వికారాబాద్ పట్టణంలో..**

**వికారాబాద్, మార్చి 25 ప్రభాతవార్త** వికారాబాద్ పట్టణంలో ఘనంగా హోలీ సంబరాలు సోమవారం మిన్నంటాయి. నాయకులు యువకులు మహిళలు చిన్నారులు పట్టణ ప్రజలు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో పార్టీ నాయకులు ఒకకికొకరు స్నేహపూర్వకంగా ఆనందోత్సవాలతో రంగులు పూసుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌రెడ్డి, అనంతరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఖేఖర్‌రెడ్డి విజయ్‌కుమార్ రమేష్ దేవదాస్ ఆర్ మల్లేషం భక్తవత్సలం మల్లికార్జున్ ముర్తుస్ కిషోర్ అఖిల్ సుభాష్ బూరుగుపల్లి అనంతరెడ్డి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



పూడూరులో హోలీ వేడుకలు జరుపుకుంటున్న వివిధ పార్టీల నాయకులు, యువకులు

